1. మహమ్మద్ కులీకుతుబ్‌షా గోల్కొండ సింహాసనాన్ని అధిష్టించిన సంవత్సరం?
   1. క్రీ.శ. 1512  2. క్రీ.శ. 1518
   3. క్రీ.శ. 1580  4. క్రీ.శ. 1591

2. మహమ్మద్ కులీకుతుబ్‌షా పరిపానా కాలమునందు నిర్మించబడిన కట్టడములు ఏవి?
   ఎ. చందన్‌మహల్
   బి. జామా మసీద్
   సి. దాద్‌మహల్
   డి. మూసినదిపై ఆనకట్ట
   ఇ. చార్మినార్
   1. ఎ, బి, సి  2. బి, సి, డి
   3. సి, డి, ఇ  4. ఎ, బి, సి, డి, ఇ

3. గోల్కొండ రాజ్యంలో చలామణియైన ప్రధాన నాణెం ఏది?
   1. హొన్ను  2. ఫణం
   3. తార్  4. కాస్

4. గోల్కొండ రాజ్యములో ఉన్న వేశ్యలను మరియు నాట్య కత్తెలను గురించి విపుల సమాచారమును అందజేసిన విదేశీయాత్రికుడు
   1. బెర్నియర్  2. ట్రావర్నియర్
   3. మామస్సి  4. సర్ థామస్ రో

5. కుతుబ్‌షాహీ సుల్తానులు చిత్రలేఖనా కళను పోషించిరి. దక్కన్ వర్ణ చిత్రకళకు పితామహుని లాంటి చిత్ర కారుడెవరు?
   1. మీర్‌హకీం  2. అబ్దుస్ సమద్
   3. మీర్ సయ్యద్ ఆలీ  4. మస్కిన్

6. సుగ్రీవ విజయము అను తొలి తెలుగు యక్షగానాన్ని రచించిన దెవరు?
   1. తెలగనార్యుడు  2. కందుకూరి రుద్రకవి
   3. సారంగుతమ్మయ  4. శంకరకవి

7. ఈ క్రింది వాటిని సరిగ్గా జతపరుచుము
   1. ఇబ్రహీం కుతుబ్‌షా  ఎ. శృంగారమంజరి
   2. శంకరకవి  బి. నిరంకుశోపాఖ్యానము
   3. కందుకూరి రుద్రకవి  సి. హరిశ్చంద్రోపాఖ్యానము
   4. రంగసాని  డి. పూల్‌బాగ్
   1. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
   2. 1–డి, 2–బి, 3–సి, 4–ఎ
   3. 1–డి, 2–ఎ, 3–బి, 4–సి
   4. 1–ఎ, 2–డి, 3–సి, 4–బి

8. కుతుబ్‌షాహీ అధిపత్యము అంతరించిన తర్వాత, మొగలులు పరిపాలనాకాలమునందు గోల్కొండ రాజ్యములో ఆవిర్భవించిన నూతన పరిణామములు.
   1. కవులకు, నాట్యకత్తెలకు ప్రాపునశించెను.
   2. ఆంగ్ల తూర్పు ఇండియా వర్తకసంఘ విజృంభణము
   3. పరిపాలనా స్తంభన, హైదరాబాద్ రాష్ట్ర అవతరణము
   4. పైన పేర్కొన్నవన్నియు

9. ఐరోపావాసులు క్రీ.పూ. మూడవ శతాబ్దమునుండి క్రీ.శ. 15వ శతాబ్దము వరకు ఆసియా ఖండముపై ఎక్కువగా ఆధారపడుటకు కారణము ఏమి?
   1. ఐరోపా ఖండములో లభ్యముకాని వస్తువులను పొందుట
   2. రాజ్య విస్తరణ
   3. క్రైస్తవ మత ప్రచారము
   4. రాజకీయ మరియు మత విస్తరణ

10. ఐరోపావాసులకు ఐరోపా ఖండములో లభ్యముకాని వస్తువు మరియు నిత్య జీవితములో ముఖ్యముగా అవసరమైనది ఏది?
   1. సుగంధ ద్రవ్యములు  2. నీలి
   3. బంగారము  4. బొగ్గు మరియు ఇనుము

11. ఐరోపావాసులు ఎవరి ద్వారా వారికి కావలసిన వస్తు సముదాయమును దిగుమతి చేసుకొనెడివారు?
   ఎ. అరబ్బు వర్తకులు
   బి. ఇటాలియన్ వర్తకులు
   సి. ఆంగ్ల వర్తకులు
   డి. ఫ్రెంచి వర్తకులు
   1. ఎ, సి  2. ఎ, సి, డి
   3. ఎ, బి  4. బి, సి, డి

12. ఆసియా ఖండ వర్తకముపై ఎవరికి ఆధిపత్యము అనాదిగా గలదు?
   1. భారతీయులకు  2. అరబ్బులకు
   3. పోర్చుగీసువారికి  4. ఫ్రెంచి వర్తకులు

13. ఐరోపా వర్తకముపై ఆధిపత్యము తొలుత అనగా 15వ శతాబ్దము వరకు ఎవరికి గలదు?
   1. పోర్చువారు  2. డచ్‌వారు
   3. ఆంగ్లేయులు  4. ఇటలీ వర్తకులు

14. ఐరోపా వాసులు ఏ మార్గము ద్వారా వారికి అవసరమైన వస్తుసామాగ్రిని సకాలములో పొందుచుండిరి?
   1. పర్షియా సింధు శాఖ మార్గము
   2. ఎర్ర సముద్ర మార్గము
   3. కాన్‌స్టాంట్‌నోపిల్ మీదుగా పోవు మార్గము
   4. పైన పేర్కొనబడిన మార్గములన్నియు.

15. క్రీ.శ. 15వ శతాబ్దమునందు ఐరోపావాసులకు ఆసియా ఖండములో ఉత్పన్నమైన వస్తువుల దిగుమతికి ఎదురైన ఆటంకములేవి?
   1. మధ్యప్రాచ్యములో ఆవిర్భవించిన విజృంభించిన ఒట్టోమాన్ తురుష్క సామ్రాజ్యము
   2. కాన్‌స్టాంట్ నోపిల్ నగరము క్రీ.శ. 1453లో తురుష్కుల ఆక్రమణ
   3. పర్షియా సింధు శాఖ, ఎర్ర సముద్రము మరియు కాన్‌స్టాంట్‌నోపిల్ మార్గములపై తురుష్క సుల్తానులు విధించిన ఆంక్షలు
   4. పైన పేర్కొన్నవన్నియు

16. మొట్టమొదట ఐరోపా ఖండములో నున్న దేశము భౌగోళిక నావికా రంగములో నూతన అధ్యాయమును ప్రారంభించుటయే గాక గుడ్‌హోప్ అగ్రమార్గమును కనుగొనిన దేశమేది?
   1. పోర్చుగల్  2. డచ్
   3. ఆంగ్లేయులు  4. ఫ్రెంచివారు.

17. గుడ్‌హోప్ అగ్రమార్గమును కనుగొనిన వాస్కోడిగామాకు మార్గదర్శకుడైన వ్యక్తి ఎవరు?
   1. ప్రిన్స్ హెన్రీ ది నావిగేటర్  2. బర్తిలిమొ డయజ్
   3. మాజిలాన్  4. కొలంబస్

18. పోర్చుగీసువారి తర్వాత ఆసియా ఖండ వ్యాపారములో ఆసక్తి చూపిన ఐరోపియనులు ఎవరు?
   1. ఆంగ్లేయులు  2. ఫ్రెంచివారు
   3. డచ్‌వారు  4. డేనిష్‌వారు

19. ఆంధ్రదేశములో తొలుత వర్తక స్థావరములు ఏర్పాటు చేసుకొన్న విదేశీయు లెవరు?
   1. డచ్‌వారు  2. ఆంగ్లేయులు
   3. ఫ్రెంచివారు  4. డేనిష్ వర్తకులు

20. ఏ విదేశీయ వ్యాపారసంస్థ ఆంధ్రదేశములో మసూల, పెద్దపల్లి మరియు భీమునిపట్టణంలో వ్యాపార కేంద్రములను ఏర్పాటు చేసుకొనెను?
   1. పోర్చుగీసు వ్యాపార సంస్థ
   2. డచ్ వ్యాపార సంస్థ
   3. ఆంగ్లేయ వ్యాపార సంస్థ
   4. ఫ్రెంచి వ్యాపార సంస్థ

21. ఆంధ్ర దేశములో మొట్టమొదటిసారిగా ఆంగ్ల వ్యాపార సంస్థ మసూలలో (మచిలీపట్టణము) ఏర్పాటు చేసుకొనుటకు అనుమతించిన సుల్తాను ఎవరు?
   1. కులీకుతుబ్  2. జంషద్
   3. ఇబ్రహీంకుతుబ్‌షా  4. మహ్మద్ కులీకుతుబ్‌షా

22. ఈ రేవు డచ్ తూర్పు ఇండియాకు సంబంధించినది?
   1. మద్రాసు  2. పులికాట్
   3. మహీ  4. డామన్

23. క్రీ.శ. 1600లో ఆంగ్ల వ్యాపారసంస్థ స్థాపించబడినది. క్రీ.శ. 1600 నుండి క్రీ.శ. 1611 వరకు ఆ సంస్థ వర్తక స్థావరములను ఆసియా ఖండములో స్థాపించ ప్రయత్నించినది. ఎవరి ఆధ్వర్యములో జరిగిన సముద్రయానములో క్రీ.శ. 1611లో మొదటి వర్తక స్థావ

appscgroup.blogspot.com

రమును నెలకొల్పిరి.

1. జెమ్సు లంకాస్టర్ 2. హెన్రి మిడిల్‌టన్
3. హిప్పాన్ 4. థామస్ రో

24. హిప్పాన్ సముద్ర యానమునకు ఉపయోగించిన నౌక పేరేమి?

1. ఆర్చర్ 2. లిబరేటర్
3. గ్లామర్ 4. గ్లోబ్

25. ఆంగ్ల వ్యాపార సంస్థ సువర్ణ ద్వీపములలో వ్యాపార కేంద్రమును స్థాపించుటలో విఫలమగుటకు మరియు భారతదేశముపై కేంద్రీకృతము చేయుటకు కారణ భూతమైన విదేశీయ వ్యాపార సంస్థ ఏది?

1. పోర్చుగీసు 2. డచ్
3. డేనిష్ 4. ఫ్రెంచి

26. ఆంగ్లేయులు ఏ కుతుబ్‌షాహి సుల్తాను దగ్గర నుండి బంగారు ఫర్మానాను పొంది మచిలీపట్టణము నందు వర్తక స్థావరమును ఏర్పాటు చేసుకొనిరి?

1. ఇబ్రహీం కుతుబ్‌షా 2. మహమ్మద్ కులీకుతుబ్‌షా
3. మహమ్మద్ కుతుబ్‌షా 4. అబ్దుల్లా కుతుబ్‌షా

27. Blue Water Policyని ప్రవేశపెట్టినది పోర్చుగీసు Viceroy అయిన Francise de Almedia. దీని ప్రాముఖ్యత ఏమి?

1. సముద్ర ఆధిపత్యమును పొందుట
2. భారత భూభాగముపై అధికార స్థాపన
3. యుద్ధములపై ఆధారపడుట
4. ఇతర ఐరోపా వ్యాపారసంస్థల ఆధిపత్యమును తగ్గించుట.

28. Blue Water Policy కి వ్యతిరేకముగా ప్రవర్తించిన టువంటి పోర్చుగీసు ఉన్నత ఉద్యోగి ఎవరు?

1. కౌంటు డి లాలి 2. ఫ్రాన్సిస్కో
3. ఫోర్డు 4. ఆల్బుకర్కు

29. పోర్చుగీసు వారి పతనమునకు కారణము

ఎ. వారు అవలంభించిన మత విధానము
బి. వర్తకముపై నిర్లక్ష్యము చూపి స్థానిక ప్రభువుల ఆంతరంగిక రాజకీయములలో జోక్యము కల్పించుకొనుట
సి. డచ్ వ్యాపార సంస్థ ఆగమనము
డి. పోర్చుగల్లును స్పెయిన్ రాజు ఆక్రమించుట

1. ఎ, బి, సి 2. బి, సి, డి
3. ఎ, డి 4. ఎ, బి, సి, డి

30. ఆంగ్ల వ్యాపారసంస్థకు కోరమాండల్ తీర ప్రాంతములో అందునా ప్రస్తుత నెల్లూరు జిల్లాలోనున్న ముఖ్య వ్యాపార కేంద్రమేది?

1. పులికాట్ 2. కృష్ణాపట్టణము
3. ఆర్మగాం 4. మచిలీపట్టణము

31. ఏ ఆంగ్ల ఉద్యోగియొక్క కృషి ఫలితముగా వర్తక కేంద్రమును మరియు సెయింట్ జార్జి కోటను మద్రాసులో ఏర్పాటు చేయుట జరిగినది?

1. జేమ్స్ లంకాస్టర్ 2. హెన్రీ మిడిల్‌టన్
3. థామస్ రో 4. ఫ్రాన్సిస్ డే

32. ఆంగ్లేయులకు మద్రాసులో వర్తక కేంద్రమును ఏర్పాటుచేసుకొనుటకు దానిపై సర్వ అధికారముల ననుభవించుటకు మరియు అచ్చట నాణెములను ముద్రించి చెలామణి చేయుటకు అనుమతించిన స్వదేశ పాలకుడెవరు?

1. దామెర్ల చెన్నప్ప 2. వెంకటాద్రి
3. దామెర్ల వెంకటాద్రినాయుడు
4. దామెర్ల రామనాయుడు

33. మొదటి జేమ్స్ ప్రభువు చేత పంపబడిన ఆంగ్ల రాయబారి, జహంగీర్ ప్రభువు ఆస్థానమును సందర్శించినది ఎవరు?

1. హాకిన్స్ 2. హిప్పాన్
3. థామస్ 4. సర్ థామస్ రో

34. మద్రాస్ ఏ సంవత్సరమునందు ఆంగ్లేయులకు వ్యాపార సంస్థగా ఆవిర్భవించెను?

1. 1640 2. 1641
3. 1642 4. 1643

35. పోర్చుగీసు వ్యాపార స్థావరమైన బొంబాయి ఆంగ్ల వ్యాపారసంస్థ అధీనములోనికి సహకరించిన ఆంగ్ల చక్రవర్తి ఎవరు?

1. మొదటి జేమ్స్ 2. మొదటి చార్లెస్
3. రెండవ జేమ్స్ 4. రెండవ చార్లెస్

36. కలకత్తా నగర నిర్మాణము దానిపై ఆధిపత్యము ఆంగ్లేయులకు మొగలు పాదుషాయైన ఫరుకుషియర్ కాల మునందు జరిగినది. ఆ నగర నిర్మాణము ఏ ప్రాంతములను కలుపుతూ నిర్మించబడినది?

1. సుతమతి 2. కాళీఘట్
3. గోవిందపూరు 4. పైవన్నియు

37. ఆంగ్ల వ్యాపారసంస్థకు పోటీగా భారతదేశములో 1664వ సంవత్సరములో ఏర్పాటైన విదేశీయ వ్యాపార సంస్థ ఏది?

1. పోర్చుగీసు 2. డచ్
3. డేనిష్ 4. ఫ్రెంచ్

38. హైదరాబాద్ రాష్ట్రమును 1724లో నిర్మించినదెవరు?

1. నిజామ్ ఆలి 2. సింద‌ర్‌జా
3. సలాబత్‌జంగు 4. నిజాం ఉల్‌ముల్కు

39. హైదరాబాద్ రాష్ట్ర నిర్మాతకు మొగలు పాదుషాయైన మహమ్మద్ ఇచ్చిన బిరుదు ఏది?

1. నిజాం 2. షా
3. ఆసఫ్ జా 4. నిజాం హహి

40. వర్తకాభివృద్ధికై ఆంగ్లేయులకు ఫ్రెంచివారికి యుద్ధములు ఎచ్చట జరిగినవి?

1. దక్కను పీఠభూమిలో 2. హైదరాబాద్ రాష్ట్రములో
3. కర్నాటక్ సుభాలో 4. ఉత్తర భారతములో

41. మొదటి కర్నాటక యుద్ధమునకు స్పందనకారియైన సంఘటన ఏది?

1. ఆంగ్ల-ఫ్రెంచి దేశాల మధ్య వైరము
2. ఖండాంతర వ్యాపారరంగములో శత్రుభావము
3. భారతీయ సంస్థాధీశుల బలహీనత
4. ఆస్ట్రియా వారసత్వ యుద్ధము

42. కర్నాటక నవాబైన అన్వరుద్దీన్ ఫ్రెంచివారి చేతిలో ఏ యుద్ధములలో పరాజితుడాయెను?

ఎ. శాంథోమ్ బి. అడయార్
సి. అంబూర్ డి. చందుర్తి

1. ఎ, బి 2. బి, సి
3. సి, డి 4. ఎ, డి

43. రెండవ కర్నాటక యుద్ధములో 1749లో అన్వరుద్దీన్ ఎచ్చట ఫ్రెంచివారి చేతిలో పరాజితుడాయెను?

1. అడయార్ యుద్ధము 2. శాంథోమ్ యుద్ధము
3. చందుర్తి యుద్ధము 4. అంబూర్ యుద్ధము

44. కోస్తా ఆంధ్రప్రాంతముపై అధికారమును స్థాపించిన మొట్టమొదటి విదేశీయ వ్యాపారసంస్థ ఏది?

1. పోర్చుగీసు 2. డచ్
3. ఆంగ్లేయులు 4. ఫ్రెంచివారు

45. కడప నవాబు చేత రాబర్టు క్లైవ్ దౌత్యమునకు గురైన ముజఫర్‌జంగ్ ఎచ్చట వధించబడినారు?

1. కడప 2. పులివెందుల
3. రాయచోటి
4. రాచవారిపల్లి

appscgroup.blogspot.com

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 01.3 | 02.4 | 03.1 | 04.2 | 05.1 |
| 06.2 | 07.1 | 08.4 | 09.1 | 10.1 |
| 11.3 | 12.2 | 13.4 | 14.4 | 15.4 |
| 16.1 | 17.2 | 18.3 | 19.1 | 20.2 |
| 21.4 | 22.2 | 23.3 | 24.4 | 25.1 |
| 26.4 | 27.1 | 28.4 | 29.4 | 30.3 |
| 31.4 | 32.3 | 33.4 | 34.2 | 35.2 |
| 36.4 | 37.4 | 38.4 | 39.3 | 40.3 |
| 41.4 | 42.1 | 43.4 | 44.4 | 45.3 |